# పోచారాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలి



కోటగిరిలో భారీ ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి



వర్నిలో ప్రచారం చేస్తున్న పోచారం కూతురు అరుణారెడ్డి, కోడలు సోనిరెడ్డి, కుమారుడు రవీందర్ రెడ్డి



తగిలేపల్లిలో మాట్లాడుతున్న పోచారం సురేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి

- పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు
- నాయకులు, కార్యకర్తల ఇంటింటి ప్రచారం

బాన్సువాడ/కోటగిరి/నస్రుల్లాబాద్/వర్ని/బాన్సువాడ టౌన్, నవంబర్ 28 : బాన్సువాడ, బీర్కూర్ మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ, యువజన విభాగం నాయకులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బాన్సువాడ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసి న ప్రజానాయకుడు పోచారాన్ని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బాన్సువాడ పట్టణ పరిధిలోని పీఎస్ఆర్ తాడ్కోల్ బీడీ వర్కర్స్ కాలనీలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి సతీమణి సోని రెడ్డి, కూతురు అరుణ ప్రచారంలో పాల్గొన్నారు. కోటగిరిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి భారీ ర్యాలీగా ప్రచారం నిర్వహించారు. వర్నిలో పోచారం శ్రీనివాసరెడ్డి కుమారుడు రవీందర్‌రెడ్డి, కూతురు అరుణారెడ్డి, కోడలు సోనిరెడ్డి, తగిలేపల్లిలో పోచారం సురేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.



బాన్సువాడ పట్టణంలో సోనిరెడ్డికి బొట్టు పెడుతున్న మహిళ



చందూర్‌లో పోచారానికి మద్దతుగా తరలిన గులాబీ దండు



బీర్కూర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



నెమ్లి గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



బీఆర్ఎస్ పార్టీ లో చేరిన కొల్లూర్ గ్రామస్తులు

కోటగిరి/బాన్సువాడ, నవంబర్ 28 : డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కోటగిరి మండలంలోని పలువురు బీజేపీ ముఖ్య నాయకులు మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పోచారం భాస్కర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆకర్షితులై బీజేపీ యువ నాయకులు మహేశ్‌రెడ్డి, మంజునాథ్, మామిడి నవీన్, చిత్తరి సంజుకుమార్, యోగేశ్, కుమ్మరి గంగాధర్, శ్రీకాంత్, చిత్తరి సాయిలు పొతంగల్ సంజుతోపాటు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరామని అన్నారు. పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని వారు స్పష్టం చేశారు.

కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వల్లెపల్లి శ్రీనివాసరావు, కోటగిరి విండో చైర్మన్ కూచి సిద్దూ, ఏఎంసీ చైర్మన్ మహ్మద్ అబ్దుల్ హమీద్, కప్ప సంతోష్, సీహెచ్ గురునాథ్, తేళ్ల చిన్న అరవింద్ తదితరులు ఉన్నారు. బాన్సువాడ మండలంలోని కొల్లూర్ గ్రామానికి చెందిన పది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం స్పీకర్ పోచారం, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చిన్నపాటి తప్పు చేశామని తెలుసుకున్నామని, తమ తప్పును తెలుసుకొని తామే స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీ సొంత గూటికి వచ్చామని అన్నారు.

గ్రామ నాయకులు దొడ్ల శ్రీనివాస్‌రెడ్డి, ప్రమోద్‌రెడ్డి, చించెల్లి నాందేవ్‌తోపాటు చించెల్లి నరహరి, కృష్ణ, శ్రీనివాస్, బర్ల హన్మాండ్లు, రాములు, చించెల్లి పెంటయ్య ఉన్నారు.



గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి

**గోవూర్‌లో పోచారం రవీందర్‌రెడ్డి సమక్షంలో..**

మోస్రా (చందూర్), నవంబర్ 28 : మోస్రా మండలంలోని గోవూర్ గ్రామానికి చెందిన 20 మంది బీజేపీ నాయకులు మంగళవారం పోచారం రవీందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, సర్పంచ్ నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పోచారం రవీందర్‌రెడ్డి సమక్షంలో..